

# సత్యవాక్కు

# THE WORD OF TRUTH

## క్రైస్తవ మాసపత్రిక

FEBRUARY-2013

సంవత్సర చందా రూ.50/-

క్రీస్తు సంఘములు సమర్పించు

సత్యవాణి టి.వి. కార్యక్రమములను

**ప్రతి ఆదివారము సాయంత్రం 6.00 గం॥లకు శుభవార్త**

**ప్రతి బుధవారం సాయంత్రం 6.30 ని॥లకు రక్షణ**

**ప్రతి గురువారం మధ్యాహ్నం 2.30 ని॥లకు రక్షణ**

**ప్రతి శనివారం ఉదయం 8.00 గం॥లకు ఆరాధన**

**ఛానల్‌లలో వీక్షించండి**

ఉచిత బైబిల్ కరస్పాండెన్సు కోర్సులో చేరండి. ఆకోర్సు పూర్తిచేసి ఒక బైబిలును ఉచితముగా బహుమతి పొందండి. ఈ రోజే మాకు వ్రాయండి. మీ ఇరుగుపొరుగు వారు కూడా ఈ కోర్సు చేయవచ్చును


మా అడ్రస్

**సత్యవాణి**

**పో.బాక్స్ నెం.80,**

**కాకినాడ.ఎ.పి, 533 001**

**ఫోన్: 0884 - 2363722**

# సత్యవాక్కు

# THE WORD OF TRUTH

P.o. Box -80, Kakinada,A.P. 533 001
Ph : 0884 - 2363722

Editor :
**Joshua Gootam**

*Pleading for Restoration of First Century Christianity*

సంపుటి - 32 | ఫిబ్రవరి - 2013 | సంచిక -7


## మీరు మారుమనస్సు పొందనియెడల
## (Except Ye Repent)

మానవులు అందరును అంతటను మారుమనస్సు పొందవలెనని దేవుడు ఆజ్ఞాపించుచున్నాడు. యేసుక్రీస్తు ఈ లోకములో జీవించియుండగా మారు మనస్సును గూర్చి అనేక సార్లు బోధించెను. మీరు మారుమనస్సు పొందనియెడల మీరందరును అలాగే నశింతురు అని యేసు బోధించెను. లూకా 13:1-5లో ఇట్లు వ్రాయబడి యున్నది: " పిలాతు గలిలయులైన కొందరి రక్తము వారి బలులతోకలిపియుండెను. ఆకాలమున అక్కడనున్న కొందరు ఆ సంగతి యేసుతో చెప్పగా, ఆయన వారితో ఇట్లనెను ఈ గలిలయులు అట్టి హింసలు పొందినందున వారు గలిలయులందరికంటె పాపులని మీరు తలంచుచున్నారా? కారని మీతో చెప్పుచున్నాను; మీరు మారుమనస్సు పొందనియెడల మీరందరును అలాగే నశింతురు. మరియు సిలోయములోని గోపురము పడిచచ్చిన ఆ పదునెనిమిది మంది, యెరూషలేములో కాపురమున్న వారందరి కంటె అపరాధులని తలంచుచున్నారా? కారని మీతో, చెప్పుచున్నాను; మీరు మారు

మనస్సు పొందని యెడల మీరందరును ఆలాగే నశింతురు".

మనము చదివిన ఈవాక్య భాగములో పిలాతు దేవునికి బలుల నర్పించుచున్న కొందరిని హతము చేసినట్లును, యెరూషలేమునకు ఆనుకొని యున్న సిలోయములో గోపురము పడి 18 మంది చనిపోయినట్లును గమనించితిమి. అయితే అట్లు చనిపోయిన ప్రజలు ఘోర పాపులని అందువలన వారికి అట్టి మరణము [illegible]వించినదని కొందరు అభిప్రాయ ...డిరి. అయితే వారు మిగిలిన వారికంటె ఘోరమైన పాపులుకారని చెప్పుచు యేసు బ్రతికి యున్నవారు మారుమనస్సు పొందని యెడల వారందరును ఆలాగే నశింతురు అని వారికి మారుమనస్సు యొక్క ప్రాముఖ్యతను గూర్చి బోధించెను. మనము కూడా అప్పుడప్పుడు తుఫానులలోను, అగ్ని ప్రమాదములలోను, భవనములు కూలి పోవుటలోను ప్రజలు మరణించుట చూచి క్రీస్తునాటి ప్రజలవలె తలంచుచుండ వచ్చును. అయితే అట్లు కాదు, మిగిలి యున్న మనము మారుమనస్సు పొందని యెడల తప్పక నశింతుము అని దైవ వేదము చెప్పుచున్నది. మానవులు తమ పాపముల విషయమై మారు మనస్సు పొందుట అత్యవసరమని బైబిలు నొక్కి వక్కాణించుచున్నది. మారుమనస్సును గూర్చిన వర్తమానమును దేవుడు ఎల్లప్పుడు మనకు అందజేయుచునే యున్నారు.

నీనెవె పట్టణస్థుల దోషము యెహోవా దృష్టికి ఘోరమాయెను. అందు వలన ఆయన తన సేవకుడైన యోనాను అక్కడకు పంపి వారు మారు మనస్సు పొందనియెడల ఆ పట్టణము నలువది దినములలోగా నాశనమగునని ప్రకటించెను (యోనా3). బాప్తిస్మమిచ్చు యోహాను వచ్చి, "పరలోకరాజ్యము సమీపించి యున్నది మారుమనస్సు పొందుడని" ప్రకటించెను (మత్తయి 3:2). మరియు అతడు మారుమనస్సు నిమిత్త మైన బాప్తిస్మమిచ్చుచుండెను. యేసుక్రీస్తు కూడ మారుమనస్సు పొందుడి, పరలోక రాజ్యము ఆసన్నమై యున్నదని బోధించు చుండెను. అపో. పేతురు తన మొదటి సువార్తప్రసంగములో మారుమనస్సు పొంది పాపక్షమాపణ నిమిత్తము ప్రజలు బాప్తిస్మము పొందవలెనని ప్రకటించెను (అపొ.కా. 2:38). "కొందరు ఆలస్యమని యెంచుకొనునట్లు ప్రభువు తన వాగ్దానమును గూర్చి ఆలస్యము చేయు వాడు కాదుగాని యెవడును నశింపవలెనని యిచ్ఛయింపక, అందరు మారుమనస్సు నొందవలెననికోరుచు, మీయెడల దీర్ఘశాంతము గలవాడై యున్నాడు" అని 2 పేతురు 3:9లో అతడు వ్రాసెను. "దేవుడు ఇప్పుడైతే అంతటను, అందరును మారుమనస్సు పొందవలెనని మనుష్య

లకు ఆజ్ఞాపించుచున్నాడు" అని అపొ. పౌలు ప్రకటించెను (అపొ.కా 17:30). గనుక యుగములతరబడి మానవులు మారుమనస్సు పొందవలెనని దేవుడు హెచ్చరికచేయుచునే యున్నారని మనము గ్రహించుకొనగలము.

అంతే కాదు, దేవుడిచ్చు వాగ్దానములను మనము పొందవలెనన్న మారుమనస్సు అత్యవసరమని కూడ మనము గ్రహించుకొనగలము. మనము పాపక్షమాపణనొందవలెనన్న మారుమనస్సు నొందవలెను. "యెరూషలేము మొదలుకొని సమస్తజనములలో ఆయన పేరట మారుమనస్సును, పాపక్షమాపణయు, ప్రకటింపబడునని వ్రాయబడి యున్నది" అని లూకా 24:47లో యేసు పలికెను. "మీరు మారుమనస్సు పొంది పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసు క్రీస్తునామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరమును పొందుదురు" అని పేతురు అపొ.కా. 2:38లో పలికెను. మనము నిత్యనాశనము నొందకుండ యుండవలెనంటే అనగా పరలోకములో ప్రవేశించవలెనంటే మారుమనస్సు పొందవలెను.

**మారుమనస్సు అనగా యేమిటి ?**

అని మీరు అడుగవచ్చును. మారుమనస్సు అనగా పాపముల విషయమై మనస్సును మార్చుకొనుట, పరివర్తనజెంది దేవుని చిత్తమునకు లోబడుటయని సూక్ష్మముగా మనము చెప్పుకొన వచ్చును. అయితే మారుమనస్సు అనగా కేవలము భయపడుటకాదు. రోమాదేశపు గవర్నరయిన ఫేలిక్సునకు అపొ.పౌలు నీతిని గూర్చియు, ఆశానిగ్రహమును గూర్చియు, రాబోవు విమర్శను గూర్చియు ప్రసంగించగా ఫేలిక్సు మిగుల భయపడెను అని అపొ.కా. 24:25లో వ్రాయబడి యున్నది. దేవుని వాక్యమును అతడు విని భయపడెనే గాని, తన పాపమును మాత్రము అతడు పరిత్యజించలేదు. అందువలన అతడు మారుమనస్సు నొంద లేదు. ఈనాడు కూడ మారుమనస్సును గూర్చి బోధించుచుండగా అనేకులు తమ లోలోపల భయపడుదురే గాని తమ పాత అలవాట్లను, పాపపు జీవితమును పరిత్య జించరు. అట్టి వారికి నరకము తథ్యమని బైబిలు బోధించుచున్నది. వాక్యము చెప్పుచున్నరీతిగ చేయక, వాక్యమును బట్టి తమ జీవితమును సరిదిద్దుకొనక, వట్టి ప్రార్థనలు చేయువారు మారుమనస్సు నొందనివారు. అందుకే "ధర్మశాస్త్రము వినబడకుండ చెవిని తొలగించుకొనువాని ప్రార్థన హేయము" అని సామెతలు 28:9లో వ్రాయబడి యున్నది. మన పాపముల యెడల కేవలము దు:ఖమును వ్యక్త పరుచుట మారుమనస్సు కాదు. మారు మనస్సులో

దు:ఖము నిజముగా ఇమిడి యున్నది. గాని దు:ఖము ఒక్కటే మారు మనస్సు కాదు. ఇస్కరియోతు యూదా క్రీస్తును అప్పగించినందున దు:ఖపడెను గాని అతడు మారుమనస్సు నొందలేదు. తాను చేసిన పాపమును గూర్చి అతడు దు:ఖపడి ఉరిపోసికొనిచచ్చెను. ఈలోక సంబంధమైన దు:ఖము మరణమును కలుగజేయును, అయితే దైవచిత్తాను సారమైన దు:ఖము రక్షణార్థమైన మారు మనస్సును కలుగజేయును అని 2 కొరింథి 7:10లో అపో.పౌలు వ్రాసెను.

గనుక నిజమైన మారుమనస్సులో పాపమును గూర్చి దైవచిత్తానుసారమైన దు:ఖము ఉండవలెను. పాపియైనవాడు తన పాపములవలన దేవునికి నొప్పి కలుగజేయుటయే గాక ఆయన ఉగ్రతకు గురియైనవాడినని గుర్తించి దు:ఖించవలెను. అనగా దు:ఖించుటయే గాక తన మన:పరివర్తనను గూర్చి ఆత్మ నిశ్చయత కలిగి యుండవలెను. తప్పిపోయిన కుమారుడు తన దుస్థితిని గుర్తించుటయే గాక, "నేను లేచి నా తండ్రి యొద్దకు వెళ్ళి - తండ్రీ, నేను పరలోకమునకు విరోధముగాను నీ యెదుటను పాపము చేసితిని... అని అతనితో చెప్పుదుననుకొని లేచి తండ్రి యొద్దకు వచ్చెను" (లూకా 15:18,19). నిజమైన మారుమనస్సులో ఇట్టి దు:ఖము, కృతనిశ్చయము కనుబరచవలెను. అంతేకాదు అతనిలో దిద్దుబాటును కూడ కనుబరచవలెను. తప్పిపోయిన కుమారుడు తనలో తాను నిశ్చయించు కొని తన పాత పాపపు జీవితమును దిద్దుకొనెను. గనుకనే అతడు తన తండ్రితో తిరిగి చేర్చబడెను.

మానవులందరును పాపులే యని దైవవేదము ప్రకటించుచున్నది: "ఏ భేదమును లేదు, అందరును పాపము చేసి దేవుడనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు" అని రోమా 3:23లో వ్రాయబడి యున్నది. గనుక మనందరము మారుమనస్సు పొందవలెనని దేవుడు ఆజ్ఞాపించుచున్నారు. మీరు మారుమనస్సు పొందని యెడల మీరందరు నశింతురు అని యేసుక్రీస్తు బోధించుచున్నారు. మారుమనస్సు పొందుట నీకు కొంచెము కష్టముగా కనబడవచ్చును. అయితే యేసు ప్రభువు నందు విశ్వాసముంచుము. ఆయన దేవుడని, దేవుని కుమారుడని, నీ పాపముల నిమిత్తమై బలియాయెనని విశ్వసించుము (యోహాను 14:1). ఆయనయందున్న విశ్వాసమును పురస్కరించుకొని నీ పాపములపై నీవు తిరుగుబాటు చేయుము. వాటిని ఈనాడే శారీరకముగను, మానసికముగను పరిత్యజించుము. లేచి ఆయన నామమును బట్టి ప్రార్థన చేసి బాప్తిస్మము పొంది

నీ పాపములను కడుగుకొనుము (అపొ.కా.22:16). అప్పుడు నీవు ప్రభువు తోను, ఆయన సంఘముతోను చేర్చ బడగలవు. నీవు ఒక వేళ మారుమనస్సు పొందని యెడల శాశ్వతముగా నశించి పోగలవుసుమా !

## దేవుని కాపుదల - 2
## ( The Providence of God)

పరమందొక దేవుడున్నారు. అది మనకెట్లు తెలియును? ఏలయనగా ఆయన మానవుల వ్యవహారాల్లో తన కాపుదల వలన విపులముగా ప్రత్యక్ష పరచుకొన్నారు.

**అబ్రాహాముకు దేవుని వాగ్దానము :**

ఒక ఉదాహరణ. అనేక సంవత్స రముల క్రితము దేవుడు అబ్రాహాముకు కనబడి తానున్న దేశమును వీడి పాలస్తీన దేశమునకు వెళ్లుమని చెప్పారు. ఆయన అబ్రాహాము యొక్క సంతతిని విస్తరింప జేసి బహుగా ఆశీర్వదించెదనని చెప్పారు. "ఆయన – నీసంతతి వారు తమది కాని పరదేశమందునివసించి ఆదేశపు వారికి దాసులుగానుందురు. వారు నాలుగు వందల యేండ్లు వీరిని శ్రమపెట్టుదురు; వీరి ఎవరికి దాసులవుదురో ఆజనము నకు నేనే తీర్పు తీర్చుదును. తరువాత వారు మిక్కిలి ఆస్తితో బయలుదేరి వచ్చెదరు" అని ఆయన చెప్పెను (ఆదికా 15:13-14).

యిది ఏలాగుజరుగునో అబ్రా హాముకు తెలియలేదు. సరిగదా యేమి జరుగుచున్నదో అందరికీ యేమీ తెలియ కుండెను. గాని అంతమునుండి ఆదివరకు ఎరిగి యున్నదేవుడు (యెష 46:10), సమస్తాన్ని దోషరహితముగా నెమ్మదిగా నడిపించుచుండెను.

**యోసేపు**

ఈ ప్రవచనము యొక్క నెరవేర్పు యాకోబు యొక్క కుమారులు అసూయ చేత తమ సహోదరుడైన యోసేపును ఇష్మాయేలీయులకు అమ్మివేయుటతో మొదలిడెను. ఆ ఇష్మాయేలీయులు యోసేపును పోతీఫరుకు అమ్మివేసిరి, అతడు ఫరో యొక్క గృహాధిపతి ఆయెను. దేవుడు యోసేపును ఆశీర్వదించారు. యోసేపు ఫరోయింటిలో చేసిన దాని నంతటినిన ఆయన దీవించెను. అందు వలన పోతిఫరు తనకున్నదంతటిపైన యోసేపును అధిపతిగా నియమించెను. గాని పోతిఫరు భార్య యోసేపును మోహించి అబద్ధ సాక్ష్యము వలన అతని చెరసాలలో వేయించెను. అక్కడ యోసేపు కలలకు అర్థము చెప్పగా అతడు ఫరో చక్రవర్తి ఎదుటకు తేబడెను. ఫరో అతనిని ఐగుప్తు దేశపుపాలకునిగా చేసెను.

చివరిగా, పాలస్తీనలో కరవుసంభ

వించినందున యోసేపు యొక్క సహోదరులు ఆహారధాన్యములను కొనుగోలు చేయుటకు ఐగుప్తుకు వచ్చిరి. యోసేపు వారిని గుర్తుపెట్టి తన్నుగూర్చి వారికి తెలియజెప్పెను. వారు బహుగా భయపడిరి గాని యోసేపు, "నేనిక్కడికి వచ్చునట్లు మీరు నన్ను అమ్మివేసినందుకు దు:ఖపడకుడి; అది మీకు సంతాపము పుట్టింపనియ్యకుడి; ప్రాణరక్షణ కొరకు దేవుడు మీకు ముందుగా నన్ను పంపించెనని" వారితో చెప్పెను (ఆది.కా. 45:5-6). మరియు యోసేపు "మీరు నాకు కీడు చేయనుద్దేశించిరి గాని నేటిదినమున జరుగుచున్నట్లు, అనగా బహుప్రజలను బ్రదికించునట్లుగా అదిమేలుకే దేవుడు ఉద్దేశించెను" అని చెప్పెను (ఆది.కా. 50:20).

**అనేక సంఘటనల వలన యోసేపు ఐగుప్తుకు వచ్చెను :**

దేవుడేనన్ను ఐగుప్తుకు పంపించెనని యోసేపు చెప్పెను. అయితే అదెట్లు జరిగెను? అద్భుతము వలననా? కాదు. అనేకసహజ సంఘటనల వలన అది జరిగెను. తన తండ్రికి యోసేపు ముద్దుబిడ్డ. రంగు రంగుల అంగీని తన తండ్రి అతనికి కుట్టించి యిచ్చెను. తన తలిదండ్రులు, అన్నదమ్ములు అతనికి వంగినమస్కారము చేసినట్లు యోసేపు ఒక కలగనెను. అందువలన అతని సహోదరులు ఈర్ష్యబూని అతనిని ఐగుప్తుకు పోవు వర్తకులకు అమ్మి వేసిరి. అపనిందల వలన యోసేపు చెరసాలలో వేయించ బడెను. దేవుని కాపుదల వలన ఫరోరాజు యొక్క పానదాయకుడు, భక్ష్యకారుడు కూడ యోసేపును వారిపై నియమించెను. వారిద్దరు కలలుగనిరి, యోసేపే వారి కలల భావమును తెలియజెప్పెను. భక్ష్యకారుడు చంపబడుననియు, పాన దాయకునికి ఫరో దగ్గర తన ఉద్యోగము మరల ఇప్పించబడుననియు వారి కలలకు అర్ధము చెప్పెను. తదుపరి ఫరో చక్రవర్తి యే ఒక కలకనెను. అయితే గారడీ వారు ఆకల యొక్క అర్ధము చెప్పలేనందున, ఫరో యొక్క పానదాయకుడు యోసేపును గూర్చి అతనికి తెలియజేసెను. యోసేపు ఫరో యొద్దకుతేబడ్డగా, ఫరో అతనితో, "నేనొక కల గంటిని, దాని భావమును తెలుపగల వారెవరును లేరు. నీవు కలను విన్న యెడల దాని భావమును తెలుపగల వని నిన్ను గూర్చి వింటినను" (ఆది.కా. 41:15). అందుకు యోసేపు అది నావలన కాదు, దేవుడే ఫరోకు క్షేమకరమైన ఉత్తరమిచ్చునని ఫరోతో చెప్పెను (41:16). దీని యంతటిలోను దేవుడే నడిపించుచున్నట్లు యోసేపు గుర్తించెను, అట్లు చెప్పెను. ఇదంతా ఒక ఏక్సిడెంటు వలన జరుగలేదు. గాని అదంతా దేవుని సంకల్పమే.

దేవుడు ముందుగనే యోచించి సమస్తమును సంభవింపజేసెను.

**దేవుడు ఈర్ష్యకు, కామమునకు కారకుడా?**

ఇక్కడ అనేక ప్రశ్నలు రావచ్చును. యిదంతయు దేవుని భవిష్యత్ సంకల్పమును బట్టి జరిగితే, దేవుడే ఆ కలలను కలుగజేస్తే, భక్ష్యకారుడు, పానదాయకుడు ఉన్న చెరసాలలోనికి దేవుడే యోసేపును పంపించియుంటే, దేవుడే యోసేపును ఐగుప్తు దేశపు పాలకునిగా యుండుటకు నడిపించి యుంటే, యోసేపుయొక్క సహోదరులలో ఈర్ష్యకలుగ జేసినవాడు ఆయనే కాదా? పోతిఫరుభార్యలో కామ వాంఛను కలుగజేసినవాడు ఆయన కాదా? వీటన్నిటికి ఆయన కాదు అని దిగువ కారణముల వలన జవాబీయ వచ్చును.

మొదటిగా యోసేపును, ఇశ్రాయేలీయులను ఐగుప్తులోనికి పంపుటకు దేవుడు వేరే వెయ్యిమార్గములు ఎంచుకోగలడు. ఆయన ఒకే ఒక్క సంఘటనకు పరిమితి కాడు. ఏలియాను సారెపతువిధవరాలి యొద్దకు ఎట్లు పంపెనో అట్లే యోసేపును కూడ ఆయన పంపించగలిగి యుండెను.

రెండవదిగా దేవుడు తన అనంత జ్ఞానమును బట్టి దుష్టత్వమును అణచి మంచి ఫలితములను కలుగజేయు చుండినను, ఆయన సంకల్పములు నెరవేరుటకు ఎన్నడు దుష్టత్వముపై ఆధార పడరు, "మేలు కలుగునట్లు కీడు చేయుడి" అనే సూత్రమును దేవుడు ఎన్నడు అనుమతించలేదు.

మూడవదిగా, యోసేపు సహోదరుల యొక్క దుష్టత్వము, పోతీఫరు భార్యయొక్క దుష్టత్వము తమ స్వంత ఇచ్ఛను బట్టి జరిగింపబడినవేయని మనరికార్డు చెప్పుచున్నది. అట్టి క్రియలు నైతికావుసరతను బట్టి గాక, అసూయ, దుర్మార్గత, ఈర్ష్య, స్వార్థపరత్వము, కామము వలన ఉద్భవించినవి.

నాల్గవదిగా అట్టిదుష్టత్వమునకు దేవుడే కారకుడంటే, పాపమునకు కూడ కారకుడు దేవుడే యన్నట్లుండును. అయితే యిది యాకోబు 1:13తో వ్యతిరేకించుచున్నది : "దేవుడు కీడు విషయమై శోధింపబడనేరడు; ఆయన ఎవనిని శోధింపడు గనుక ఎవడైనను శోధింపబడినప్పుడు. నేను దేవుని చేత శోధింపబడుచున్నానని అనకూడదు ". దేవుడు పాపమునకు కర్త కాడు, ఆయన పరిశుద్ధుడు, న్యాయవంతుడు, మంచివాడు. " పాపము చేయువాడు అపవాది సంబంధియని 1 యోహాను 3:8 చెప్పుచున్నది. యోసేపు యొక్క సోదరులు దుర్మార్గతవలన క్రూరముగా అతనిని అమ్మివేసిరి. వారి దృష్టిలో క్రూరమైన దానిని దేవుడు తన నిత్యజ్ఞానము కాపుదలను బట్టి మేలుకరముగా మార్చారు.

దేవుడొక దుష్క్రియను జరిగించడానికి, దుర్మార్గుల తలంపులను క్రియలను తలక్రిందులు చేసి మేలు కలుగజేయునట్లు సంకల్పించడానికి మధ్య గొప్ప భేదమున్నది. "నరుల ఆగ్రహము నిన్ను స్తుతించును, ఆగ్రహశేషమును నీవు ధరించుకొందువు" అని కీర్తన 76:10 చెప్పుచున్నది. **సమస్తక్రియలను దేవుడు నడిపించారు.**

యోసేపు యొక్క చరిత్ర దేవుని యొక్క గొప్పశక్తి వంతమైన కాపుదలను గూర్చి చెప్పుచున్నది. అనుభవము లేని యువకుడు అన్యజనుల మధ్య నివసించునట్లు అమ్మివేయబడెను. శోధనకాలములో అతడు పాపమును నుండి కాపాడబడెను. అతడు పోతీఫరు దగ్గర చెరసాల నాయకుని దగ్గర మంచి పేరు పొందెను. దేవుని కాపుదలను బట్టి అతడు ఐగుప్తు దేశపు ఏలికగా నియమించబడెను. ఇదంతయు ఒక ఏక్సిడెంటు యొక్క ఫలితము కాదు గాని దేవుని సర్వజ్ఞానము యొక్క నడిపింపు.

అబ్రాహాము యొక్క, సంతతి ఐగుప్తులో 430 సంవత్సరములు హింస పొందుదురనియు, హింసించిన వారికి దేవుడే తీర్పుతీర్చుననియు దేవుడు అబ్రాహాముకు చెప్పారు. మరియు వారు గొప్ప సంపదతో ఆ దేశమునుండి వెడలి వచ్చెదరని ఆయన చెప్పారు.

ఐగుప్తులో యోసేపు చనిపోయిన తరువాత అతని ఎరుగని మరొక ఫరో చక్రవర్తి అధికారమునకు వచ్చెను. అతడు ఇశ్రాయేలీయుల భారమును హెచ్చించి వారిని శ్రమపెట్టుటకు, వెట్టి పనులు చేయించుటకు వారి మీద అధికారులను నియమించెను. వారిని విడుదల చేయుట కు దేవుడు వాగ్దానము చేసెను. గాని అదెట్లు జరిగెను?

ఐగుప్తీయులు ఇశ్రాయేలీయులకు కలిగిన ప్రతిమగ శిశువును వధించుచున్న సమయములో ఒకనికి మగ శిశువు కలిగెను. వారి శిశువును రహస్యముగా దాచి యుంచిరి. ఫరో యొక్క కుమార్తె ఆ మగ శిశువును ఒక జమ్ముపెట్టెలో నైలునదిలో కనుగొనగా ఆబాలుని యొక్క అక్క అతని తల్లినే దాదిగా యుండుటకు రాజకుమార్తె యొద్దకు తీసికొని వచ్చెను. అతడు పెద్ద వాడయ్యేవరకు ఆమె అతని సాకెను. ఆబాలుడు ఫరోకుమార్తె యొక్క కుమారుడాయెను.

జమ్ముపెట్టెలో యున్న బాలుడైన మోషేను కనుగొనునట్లు ఫరో కుమార్తెను ఎవరు నడిపించిరి? ఆ బాలునికి పాలిచ్చి పెంచుటకు అతని స్వంత తల్లినే పిలిపించునట్లుడుగుమని మిర్యాముకు జ్ఞానమునెవరు యిచ్చిరి? ఫరో కుమార్తె ఒక హెబ్రీబాలుని తన స్వంత కుమారునిగా పెంచుకొనుటకు అనుమతి నిచ్చు హృదయమును ఫరోకు ఎవరు యిచ్చిరి?

మోషే ఐగుప్తీయుల సకల విద్యలు నేర్చుకొనునట్లు సాధ్యపరచినది ఎవరు?

ఈ ప్రశ్నలలోనే వాటి జవాబు న్నది. దేవుడు తన దయాసంకల్పము వలన సహజ సంఘటనల ద్వారా ఇశ్రాయేలీయులను ఐగుప్తునుండి విమోచించుటకు ఒక మనుష్యుని సిద్ధపరచారు. మోషేకు హెబ్రీభాష సంస్కృతి తెలుసు. ఏలయనగా అతడు ఐగుప్తీయుల సకల కళా విద్యలను నేర్చు కొన్నాడు.

**దేవుడు రెడీ అయ్యేవరకు మోషేకనిపెట్ట వలసివచ్చెను.**

మోషే రెడీ అయ్యిపోయానను కొన్నాడు. ఐగుప్తీయుడొకడు హెబ్రీయుని హింసించుచుండగా మోషే అతనిని చంపాడు. యిది రాజుకు తెలియగా అతడు కూడనుండి సీనాయి అరణ్యము నకు పారిపోయెను. అతడక్కడ దేవుని యాజకుని ఒకని కలసికొనెను. తదుపరి నలుబది సంవత్సరములు అతడు దేవుని గూర్చి ఆయాజకుని వద్ద నేర్చుకొనెను. సీనాయి అరణ్యమును గూర్చి కూడ అతడు ఎక్కువ తెలసికొనెను. ఆ అరణ్యము గుండానే అతడు ఇశ్రాయేలీయులను తదుపరి నడిపించెను.

మోషేకు ఎనుబది సంవత్సరము లప్పుడు అరణ్యములో మండుచున్న పొదలో దేవుడు కనబడెను. అతడు ఐగుప్తుకు వెళ్లి ఇశ్రాయేలీయులను విడిపించి పాలస్తీనా దేశమునకు నడిపించవలెనని దేవుడతనికి తెలియజేసెను. దేవుడేమైనా చేయాలంటే ఆయన సిద్ధపాటుకు ఎక్కువ సమయమును వెచ్చించును.

భక్తిగల కుటుంబములో ఆదిలో మోషే దేవుని గూర్చి నేర్చుకొనెను. హెబ్రీయులతో నేరుగా సంబంధము కలిగి యుండుట వలన బానిసత్వాన్ని గూర్చిన కఠోరవాస్తవాలను గ్రహించుకొనెను. రాజభవనములో యున్న సిరిసంపదలు, సుఖభోగముల ద్వారా అతడు ఫరోను గూర్చి తెలిసికొనెను.ఐగుప్తీయుల శిక్షణ ద్వారా అతడు వారి సకల సంస్కృతి , కళలు, మతము మొదలగు వాటిని గూర్చి బాగుగా నేర్చుకొనెను. ఆదిలోనే తాను పొందిన తీవ్ర అపజయము వలన అతడు ఓర్పును సహనమును నేర్చుకొనెను. అరణ్యజీవితము యొక్క క్రమ శిక్షణ, ఒంటరితనము వలన అతడు నిరాశను, నిస్పృహను ఎదుర్కొని కష్టపడి పని చేయుటకు నిశ్చయించుకొనెను. దీని యంతటిలోను దేవుడు మోషే జీవితమును మల్చుచు అనేక వందల సంవత్సరముల క్రితము అబ్రాహాముకు చేసిన వాగ్దానమును నెరవేర్చుచున్నట్లు చూడగలము. అదేరీతిగ తగిన సమయమందు నేటి తన భక్తిపరులను ఆయన విడిపించును.

# లూదియ, పరిచర్య చేయుటకు ఆసక్తిగల స్త్రీ
## (Lydia, Eager to serve)

లూదియ ఒక వ్యాపారస్థురాలు. తన వ్యాపారము వలన ఫిలిప్పయి పట్టణములో యుండేది. అక్కడకు 250 మైళ్ల దూరములో యున్న తుయతైర ఆమె స్వస్థలము. ఆమె ఊదా రంగుపొడిని అమ్మే వ్యక్తి, అంటే ధనికురాలే. అధి కారములో యున్నవారికి ఉన్నతస్థితిలో యున్నవారికి మాత్రమే ఊదారంగుపొడి లభించేది. అనుదినము ధనికులతోను, ఉన్నతస్థానములలో యున్నవారితోను సహవాసము చేసే లూదియ చాల ప్రత్యేకమైన స్త్రీ అని మనము చెప్పు కొనవచ్చును.

తుయతైర సార్దీసుకు 37 మైళ్లు ఉత్తరమ్మునను, పెర్గముకు 47 మైళ్లు వాయవ్యముగాను యుండేది. తుయతైర, పెర్గము, సార్దీసు పట్టణములు ప్రకటన గ్రంథములో చెప్పబడియున్నవి (ప్రకటన 1:11). తుయతైరలో అనేక కార్మిక సంఘములుండేవి. ప్రతి కళాకారుడు ఆ సంఘములలో ఏదో ఒక దానిలో యుండే వాడు. చేనేత కార్మికులు, కంసాలులు, వడ్రంగులు, చర్మకారులు, అద్దకపు పనివారు మొదలైన వారందరు ఆకార్మిక సంఘాలలో తప్పక సభ్యత్వము కలిగి యుండే వారు. ఊదా రంగుపొడి ప్రకాశవంతమై, ధూమ్రరక్తవర్ణముగా గాని,, నీలిరంగులో గాని కలిసియుండేది. ఆ రంగు ఒక రకమైన చేపనుండి గాని చెట్టువేరు నుండి గాని తీయబడేది. ఊదారంగు పొడి ఎక్కడనుండి వచ్చినా, తుయతైరలో అద్భుతమైన ఊదా రంగు వస్త్రములు లభించేవి. ఆసియాకును పశ్చిమ ప్రాంతమునకును మధ్య ఫిలిప్పయి పట్టణము కొండల మధ్య ఉండెను. అది రోమీయుల నివాస ప్రాంతము. అందు వలన అది రోమీయులతో నింపబడి యుండెను. ఫిలిప్పయిలో యూదుల జనాభా తక్కువగానే యుండెను. ఎందువలన అనగా అక్కడ యూదుల సమాజమందిరము యేదీ లేదు. ఒక సమాజమందిరము స్థాపించబడాలంటే వయస్సు వచ్చిన పదిమంది యూదా పురుషులు అవసరము. అందు వలననే కొందరు స్త్రీలు నది ఒడ్డున ప్రార్థనకు కూడి యుండుట పౌలు కనుగొనెను. ఒక సమాజ మందిరము లేనప్పుడు యూదులు నది ఒడ్డున ప్రార్థనకు కూడుకొనుట వాడుకయే. సాధారణముగా ఒక ఖాళీస్థానము చుట్టూ కంచెలాంటిది వేసుకొని పైకప్పు యేమీ లేకుండా ఆ నిర్ణీత స్థలములో వారు కూడు కొనేవారు.

లూదియ జన్మత : యూదురాలు కాదు. గాని ఏదో ఒక సమయములో

తాను ఆమతమును స్వీకరించెను. ఆమె అన్యజనాంగములో నుండి యూదురాలైన స్త్రీయని వ్యాఖ్యానకర్తలు సాధారణంగా చెబుతారు. అందువలన సబ్బాతు దినమందు మిగతా యూదులతో దేవుని ఆరాధించుటకుగాను లూదియ అక్కడ కూడుకొని యుండెను. అక్కడ కూడుకొనిన వారిలో ఆమె యొక్క పేరు మాత్రమే మనకు తెలియజేయబడెను. ఆ కూటములో పురుషులెవ్వరు ఉన్నట్లు తెలియజేయబడలేదు.

ఫిలిప్పయిలో పెక్కుమంది అన్యజనులే. వారు నిజదేవుని ఆరాధించువారు కాదు. అన్యజనులకు సబ్బాతు విశ్రాంతి దినము కాదు. గనుక ఎవరిపనివారు చేసుకొనేవారు. వ్యాపారులు తమ దుకాణములను తెరచియుంచేవారు. లూదియ అయితే ఆ దినమున తన దుకాణమును మూసి దేవుని ఆరాధించేది. కొంత వ్యాపారమును కోల్పోయేది.

తనవాడుక చొప్పున పౌలు విశ్రాంతి దినమున సువార్త వినుటకు ఆసక్తి భక్తిగల వారిని వెదుకుచు వారు ఆరాధించు స్థలమునకు వెళ్లెను. యోగ్యమైన మంచి మనస్సుగల యొక స్త్రీని పౌలు అక్కడ కనుగొనెను. అక్కడ కూడి వచ్చిన స్త్రీలతో పౌలు మాటలాడుచుండెను. ప్రభువు ఆమె హృదయమును తెరచెను గనుక పౌలు చెప్పిన మాటలను ఆమె వినుటయే గాక వాటిని గ్రహించుకొనెను. దానిని తన జీవితమునకు అన్వయించుకొనెను.

"ప్రభువు ఆమె హృదయమును తెరచెను" అని అపో.కా.16:14 చెప్పుచున్నది, కొందరు భావించునట్లు ప్రభువు అద్భుతరీతిగా ఆమె హృదయమును తెరువలేదు. గాని సువార్త ప్రకటన వలన ఆమె హృదయము తెరువబడెను. సువార్త వాక్యమును ఆమె పెంతెకోస్తునాటి ప్రజలవలె గ్రహించుకొనెను. (అపో.కా. 2:37). యూదా మతప్రవిష్టురాలు గనుక లూదియ పాతనిబంధన యొక్క ప్రాథమిక ఉపదేశమును ఎరిగి యుండెను. మరియు క్రీస్తును గూర్చి ఆయన సంఘమును గూర్చిన ప్రవచనములను ఎరిగి యుండెను. ధర్మశాస్త్రజ్ఞానము గలదియై సంఘమును గూర్చి, క్రీస్తును గూర్చి పౌలు చేసిన ఉపదేశమును ఆమె అంగీకరించెను.

"పౌలు చెప్పిన మాటలయందు ఆమె లక్ష్యముంచెను" అని అ.పొ.కా. 16:14లో లూకా వ్రాసెను. పౌలు చెప్పిన మాటలను విని వాటిని గ్రహించుకొని, బోధింపబడిన సత్యములను ఆమె అంగీకరించి ఒక మెట్టుముందుకు వెళ్లెను. ఆ సబ్బాతు దినమందు లూదియ చేసిన దానిని యోగ్యమైన మంచి హృదయము గల వారెవరైనను చేయుదురు. ఆమె

వాక్యము వినెను, అంగీకరించెను దానికి లోబడెను.

“ఆమెయు ఆమె యింటివారును బాప్తిస్మము పొందినప్పుడు ఆమె నేను ప్రభువునందు విశ్వాసము గలదానినని మీరు యెంచితే, నాయింటికి వచ్చి యుండుడని వేడుకొని” పౌలును, తనతో యున్న వారిని బలవంతము చేసెను. (అపొ.కా. 16:15). పౌలు ఆమెకు బాప్తిస్మమును గూర్చి బోధించెనని మనం ఎరుగుదుము. లూదియయు, ఆమె ఇంటివారును బాప్తిస్మము పొందిరని లేఖనములు మనకు తెలియజేయుచున్నవి. ఈ రీతిగా లూదియ ఐరోపాలో మొట్ట మొదటి క్రైస్తవురాలయ్యెను.

బాప్తిస్మము పొందిన తరువాత లూదియ తీరికగా కూర్చొని యుండ లేదు. ఆమె తాను కనుగొనిన నూతన విశ్వాసమును క్రియా రూపము చేసెను. “నేను ప్రభువునందు విశ్వాసము గల దానినని యెంచితే నా యింటికి వచ్చి యుండుడని” ఆ సువార్తికులను ఆమె బలవంతము చేసెను. ఆమె కృతజ్ఞత గలదియై పౌలుకు తనపరివారముకు తన యింటిలో వసతి ననుగ్రహించెను. ఆమె వారికి వసతి భోజనము తదితర సదుపాయములు కల్పించెను. తన యింటనుండుమని ఆమె సాధారణంగా కాదుగాని, బలవంతము చేసెను. ఆమె పౌలు యొక్క పరివారమునకు, క్రొత్తగా క్రైస్తవులయిన వారికి తన యింట వసతి ననుగ్రహించెను. అపొ.కా. 16:40లో, “పౌలు సీలాలు చెరసాలనుండి వెలుపలికి వచ్చి లూదియ యింటికి వెళ్లిరి, అక్కడి సహోదరులును చూచి ఆదరించి బయలుదేరి పోయిరి” అని వ్రాయబడి యున్నది. లూదియ యింట క్రైస్తవులు బహుశ పౌలు సీలాల విడుదలకై ప్రార్థించుటకు కూడుకొని యుండిరి.

**నేర్చుకొన దగిన సూత్రములు**

**లూదియ దేవుని ఆరాధించుస్త్రీ**

లూదియ జన్మత : అన్యురాలు . అయితే తన జీవితంలో నిజదేవుని తెలిసికొనెను. తదుపరి యూదా మతస్థు రాలాయెను. ఆమె ధర్మశాస్త్రప్రకారము' దేవుని ఆరాధించుచు యుండెను. ఆమెకు సువార్త బోధింపబడినప్పుడు ఆమె క్రైస్తవురాలాయెను. క్రొత్త నిబంధన ప్రకారము దేవుని నారాధింప మొదలిడెను.

మొదటి శతాబ్దములో క్రైస్తవులు అనుదినము ప్రార్ధన కొరకు సహవాసము కొరకు ఉపదేశము కొరకు కూడుకొను చుండిరి, (అపొ.కా. 2:42,47; 5:42). త్రోయలో పౌలు అర్ధరాత్రి వరకు ప్రసంగించుచుండెను (అపొ.కా. 20:7). సమాజముగా కూడుకొనుట మానకూడదని హెబ్రీ పత్రిక లేఖకుడు క్రైస్తవులను హెచ్చరించెను (హెబ్రీ 10:24-31).

**లూదియ సహృదయము గలది :**

లూదియ పౌలు చెప్పిన మాటలను మనస్ఫూర్తిగా ఆలకించెను. దేవుని యందు విశ్వాసముంచాలని పౌలు ఆమెకు చెప్పనవుసరము లేదు. పాత నిబంధన ప్రకారము లూదియ అప్పటి వరకు దేవుని ఆరాధించెను. గాని ఇప్పుడు ఆమెకు శ్రేష్టమైన క్రొత్తనిబంధన తెలియజేయబడెను (హెబ్రీ 10.1-10). చెప్ప బడిన మాటలయందు ఆమె లక్ష్యముంచెను (అపొ.కా. 16:14). ఆమె వినుచున్న వాక్యము సత్యమో కాదోయని ఆమె తన హృదయమందు యోచించుకొనెను. అవి సత్యమని ఆమె అంగీకరించిన వెంటనే ఆ వాక్యమునకు ఆమె లోబడెను.

నీవు లూదియ వంటిదానవా? మంచి హృదయముగల దానవా? దేవుని వాక్యమునందు లక్ష్యముంచెదవా? అందలి పాఠములను నీ జీవితములో అమలు పరచెదవా?

**దేవుని చిత్తమునకు లూదియ వెంటనే లోబడెను :**

దేవుని శ్రేష్టమైన రీతిగా సేవ చేయుటకు లూదియ తన జీవితములో కావలసిన మార్పులు చేసినట్లు కనీసం రెండు సందర్భములు తెలియజేయుచున్నవి. మొదటి మార్పుయొక్క సమయము మనకు తెలియదు గాని ఆమె పౌలును కలసికొనక ముందే యూదురాలుగా మారి యుండెను. రెండవ సందర్భము అపొ.కా.16:14- 15లో మనకు కనబడును. పౌలు చెప్పిన మాటలను ఆమె గ్రహించుకొనిన వెంటనే ఆమె దేవుని చిత్తమునకులోబడెను. ఆమె బాప్తిస్మము పొందెను. అనగా నీటిలో ముంచబడెను (రోమా 6:3-5, కొలస్స 2:12). పాపక్షమాపణ నిమిత్తము ఆమె క్రీస్తులోనికి బాప్తిస్మము పొందెను. అందు వలన ఆమె సహృదయురాలని మనకు తెలియుచున్నది. ఆమె దేవుని ఆరాధించెను. మంచి మనస్సు కలిగి దేవుని ఆరాధిస్తే సరిపోదు. బాప్తిస్మము పొంది లూదియ తన చిత్తమును దేవుని చిత్తమున కప్పగించుకొనెను. దానిఅవుసరమును గ్రహించుకొనిన వెంటనే లూదియ దీన్నిని జరిగించెను.

నీవు లూదియవలె యున్నావా? నీక్రియలు దేవుని చిత్తమునకు వ్యతిరేకముగా యున్నవని గ్రహించిన వెంటనే తగిన మార్పులు చేయుదువా? లూదియ యొక్క మాదిరిననుసరింతము.

**తన వ్యాపారము కంటె లూదియకు దేవుడే ముఖ్యము**

ఫిలిప్పయిలో సబ్బాతు సెలవు దినము. అయితే దేవునినారాధించు నిమిత్తము లూదియ తన వ్యాపారమును తన వ్యాపారమును ఆరోజు మూసివేసెను.

సరిగదా ఆమె సువార్తకు లోబడినప్పుడు కార్మిక సంఘాలతో తన్ను తాను వేరుగా అగుపరచుకొనెను. ఆమె వ్యాపారము, వ్యాపార సంబంధాలు కొంత మట్టుకు దెబ్బతిని యుండవచ్చును.

నీవు లూదియవలె యున్నావా? దేవుని నారాధించుటకు నీ పని సమయాన్ని దేవునికి అర్పించుదువా? లేక అందరితో కలిసియుండుటకు అన్నీ చేయుచుయుందువా? నీవు క్రైస్తవురాలవని నీతో కలిసి పనిచేయు వారు ఎరుగుదురా? లూదియవలె మన ఉద్యోగము కంటే దేవునికి ప్రాధాన్యత నిచ్చుదము గాక.

లూదియ ఆమె యింటి వారు బాప్తిస్మము పొందిరని అపో.కా. 16:15 చెప్పుచున్నది. బాప్తిస్మము పొందక ముందు దానిని ఎందుకు పొందుచున్నామో తెలిసికొనాలి. లూదియయు, తన యింటిలోనున్న ప్రతివ్యక్తియు తాము పాపములలో నశించినవారని గ్రహించుకొని, క్రీస్తులోనికి బాప్తిస్మము పొంది పాపముల నుండి రక్షింపబడగలమని గ్రహించుకొని యుండిరి. ఆమె యితరుల యోగక్షేమమునే ఎల్లవేళలా కోరుకొనునట్టిది.

నీవు లూదియవలె యున్నావా? యితరులపై నీ ప్రభావము మేలు కలిగించునదా? నీ క్రియలవలన యితరులు క్రీస్తులోనికి ప్రవేశించగలరా? నీ మాదిరి యెట్టిది ? లూదియ వలె మంచి మాదిరి నెలకొల్పుటకు ప్రయత్నించుదము గాక! (1 కొరింథీ 11:1).

**సువార్తకు లోబడిన వెంటనే లూదియ దేవుని సేవచేయుట కారంభించెను :**

బాప్తిస్మము పొందిన వెంటనే లూదియ దేవుని పరిచర్యకుపకరించెను. ఫిలిప్పీయిలో యుండగా పౌలు,సీల, తిమోతీలకు ఆమె వసతి కల్పించెను. వాళ్ళు కాదనకుండా ఆమె వారిని బలవంతము చేసెను. అందువలన పౌలు సీలాలు ఫిలిప్పీయిలో యుండి సువార్త ప్రకటించు స్థావరము వారికి కల్పించబడెను. వారామె యింటనుండగా క్రీస్తును గూర్చి ఆయన సంఘమును గూర్చి లూదియ ఎక్కువ తెలిసికొను తరుణము ఆమెకు కూడ లభించెను. ఇంకా ఎక్కువ మందిబాప్తిస్మము పొందుచుండగా లూదియ తన యింట వారు కూడుకొను సౌకర్యము కల్పించెను. గనుక ఫిలిప్పీయిలోని క్రీస్తు సంఘము లూదియ యింటిని తమ ఆరాధన కొరకు కూడుకొను స్థలముగా బహుశ వినియోగించి యుందురు.

నీవు ఒక లూదియవా? నీవు గృహసత్కారమునందు సంతోషించెదవా? బైబిలు పఠనమునకు, ప్రార్థనకు నీ యింటిని తెరచి యుంచెదవా? మనము

లూదియ మాదిరి ననుసరించి యితరుల కొరకు మన యింటిని తెరచి దేవుని మహిమపరచుదుము గాక !

## హెబ్రీస్త్రీలు చురుకైనవారు
## ("Hebrew women are lively")

నిర్గమ 1:15-21 వరకు చదివితే హెబ్రీస్త్రీలకు పుట్టిన మగ పిల్లలను చంపి వేయమని ఫరో అజ్ఞాపించినప్పటికి మంత్రసానులు దేవునికి భయపడి వారిని బ్రతకనిచ్చిరి. ఫరో ఎందుకు బ్రతుక నిచ్చారని అడుగగా ఆ మంత్రసానులు ఈలాగు చెప్పారు "హెబ్రీస్త్రీలు ఐగుప్తు స్త్రీలవంటి వారు కారు. వారు చురుకైనవారు". మంత్రసాని రాకముందే వారు ప్రసవిస్తారని చెప్పెను. అనగా హెబ్రీస్త్రీలు చురుకైనవారు.

పై వాక్యభాగంలో హెబ్రీస్త్రీలు చురుకైన వారని మంత్రసానులు చెప్పు చున్నారు. క్రైస్తవులైన మనలను గూర్చి ఇతరులు లేదా అన్యులు ఏమని చెప్పు కొనుచున్నారు.

**క్రైస్తవ స్త్రీలు ఆత్మీయంగా చురుకుగా ఉండాలంటే ఏమిచేయాలి? అనే** అంశమును గూర్చి బైబిలు గ్రంధము నుండి నేర్చుకొందము.

**1. వాక్యమును ప్రేమించాలి :**

చాలా మంది స్త్రీలు బంగారము ను ప్రేమిస్తారు. ఈలోక సంబంధమైన సిరిసంపదలను ప్రేమించుట కాదు గాని వాక్యమును ప్రేమించాలి. బైబిలును ప్రతిదినము చదువుతూ దేవుని మాటలను హృదయములో తలపోసు కోవాలి. యేసుక్రీస్తు తల్లియైన యరియ లూకా 1:29,30లో గబ్రియేలు దూత చెప్పిన సంగతులను హృదయములో భద్రపరచుకొనెను. వాక్యమును ఎల్లప్పుడు దివారాత్రములు ధ్యానించాలి. ఎందుకనగా సామె 29:19 "దేవోక్తి లేని యెడల జనులు కట్టులేక తిరుగుదురు"

కీర్తన 119:11 నీయెదుట పాపము చేయకుండునట్లు నా హృదయములో నీ వాక్యమును ఉంచుకొని యున్నాను.

**2. ప్రార్థన చేయాలి :**

అనగా మన విన్నపములను దేవునికి తెలియజేయాలి. ప్రార్థన అనగా దేవుని అడుగుట. ఎస్తేరు 4:16 ఎస్తేరు తన ప్రజలైన యూదా జనాంగము నంతటిని రక్షించుకొన్నది.

1 సమూ 1:10,11 హన్నా తన హృదయమును దేవుని ఎదుట కుమ్మరించుకొన్నది. కుమారుని కొరకు కన్నీటితో ప్రార్థించి కుమారుని పొందు కొన్నది.

అపొ.కా. 12:5,12లలో చెరసాలలో యున్న పేతురు కొరకు సంఘమంత ఎడతెగక ప్రార్ధన చేసిరి. అప్పుడు దేవదూత పేతురును విడిపించినది.

విరిగినలిగిన హృదయముతో దేవుని అడిగితే ఆయన మన ప్రార్ధనకు తప్పక జవాబునిస్తారు.

**3. చురుకుగా ఉండుట ఆశీర్వాదకరము:**

అపొ.కా. 9:32-40 వ.లో దొర్కా అను చురుకైన స్త్రీ ఉండెను. ఆమె విధవరాండ్రకు అంగీలు కుట్టి ఇచ్చేది. దొర్కా అనగా లేడి అని అర్ధము ఆమె సత్క్రియలు ధర్మకార్యములు బహుగా చేసి యుండెను.

**4.దేవునియందు విశ్వాసముకల్గి యుండాలి:**

విశ్వాసమును బట్టి శారాగర్భము ధరించెను. 2 తిమోతి1:3-6 "అవిశ్వాసము మొదట నీ అవ్వయైన లోయిలో నీతల్లి అయిన యూనికేలోనువసించెను. అది నీయందు సహవసించుచున్నదని రూఢిగా నమ్ముచున్నాను" అని పౌలు తిమోతితో అంటున్నాడు.

యేసుక్రీస్తు కృప ద్వారానే రక్షణ పొందుతామని దేవుని యందు విశ్వాస ముంచాలి.

**5. దైవజ్ఞానాన్ని కల్గియుండాలి :**

యాకోబు 1:5 ఎవనికైనా జ్ఞానము కొదువగా ఉంటే దేవుని అడగాలిజ. ఆజ్ఞానము ఈలోక సంబంధ మైనది కాదు. యాకోబు 3:17 పై నుండి వచ్చుజ్ఞానము మొదట పవిత్రమైనది. తరువాత సమాధానకరమైనది. మృదువైనది సులభముగా లోబడునది కనికరముతోను మంచి ఫలములతోను నిండుకొనినది. పక్షపాతమైనను వేషధారణయైననులేనిదై యున్నది. ప్రిస్కిల్ల, అకుల యొద్దకు అపోల్లో అను ఒక యూదుడు ఎఫెసునకు వచ్చెను. అతడు విద్వాంసుడు లేఖనముల యందు ప్రవీణుడు. అతడు ప్రభువు మార్గము విషయమై ఉపదేశమును పొంది తన ఆత్మయందు తీవ్రపడి యోహాను బాప్తీస్మము మాత్రమే తెలిసికొనినవాడైనను యేసును గూర్చిన సంగతులను వివరముగా చెప్పుచు సమాజ మందిరములో ధైర్యముగా మాటలాడనారంభించెను." ప్రిస్కిల్ల అకులయు విని అతని చేర్చుకొని దేవుని మార్గమును మరి పూర్తిగా అతనికి విశదపరచిరి. అపొ.కా. 18:28. "యేసే క్రీస్తు అని లేఖనముల ద్వారా అతడు దృష్టాంతపరచి యూదుల వాదమును బహిరంగముగా ఖండించుచు వచ్చెను. కనుక దైవజ్ఞానాన్ని మనము కల్గి యుండాలి.

**6. దైవభయమును కల్గి యుండాలి :**

1 పేతురు 3:1-6 వ॥లలో చెప్పబడినట్లుగా వెలుపటి అలంకారములు కాక దైవభయమును కల్గియుండాలి. "సాదువైనట్టియు మృదువైనట్టియునైన

ఉంటారు. మన నడవడికను బట్టి ఇతరులు దేవుని మహిమపరిచే వారుగా ఉండాలి.

**బి.యస్.ఎ. సువార్త**

## ఇంత గొప్ప రక్షణను నిర్లక్ష్యము చేసిన యెడల ఏలాగు తప్పించుకొందుము?

## (How shall we escape if we neglect so great salvation)

"ఇంతగొప్ప రక్షణను మనము నిర్లక్ష్యము చేసిన యెడల ఏలాగు తప్పించుకొందుము? (హెబ్రీ 2:3).

**దేవుని వాక్యమును విని విడిచి పెట్ట కూడదని మనకు హెచ్చరిక చేయబడినది:**

"కావున మనము వినిన సంగతులను విడిచి పెట్టికొట్టుకొని పోకుండునట్లు వాటి యందు మరి విశేషజాగ్రత్త కలిగి యుండవలెను" (హెబ్రీ 2:1). మనము విన్నాసంగతులు మన మనస్సులో నుంచుకోవాలిగాని కొట్టుకొనిపో నీయకూడదు. ప్రతి చోట ప్రతి సందర్భములో దేవుని వాక్యమును గట్టిగా పట్టుకొని యుండాలి. కొట్టుకొని పోనీయ కూడదు దేవుని రాజ్యమును వెదకుటే మానవుని ప్రాధమిక విధి (మత్తయి 6:33; ప్రసంగి 12:13). క్రీస్తును సంపాదించుకొనుటకు మనం సమస్తాన్ని నష్టముగా ఎంచు కోవాలి. (ఫిలిప్పీ 3:7-7).

దేవుని వాక్యమును విడిచిపెట్టుటకు గలకారణములు అనేక స్థావరముల నుండి వచ్చును : గ్రహింపకపోవడం ఒక కారణం (మత్త 13:19); ఐహికవిచారములు మరొకకారణం, భూమి కొనుగోలు ఎడ్లు కొనుగోలు, పెండ్లాడుట మొదలగునవి (లూకా 14:16-20). ధన భోగములు (మత్త 13:22; 1తిమోతి 6:9-10), శ్రమలు లేక శోధనలు (మత్త 13:20-21), దురభిమానము (మత్త 13:15). ఈలోకాశలు, వాటి ప్రేమ (1యోహాను 2:15-17), సుఖభోగములు (2 తిమో 3:4; 1తిమో 5:6). మనుష్యులను సంతోషపెట్టవలెననే కోరిక (గలతీ 1:10); మరియు సత్యము యెడల ప్రేమ లేక పోవుట మొదలగునవి (2థెస్స 2: 10-12).

**నిర్లక్ష్యము వలన కలుగు ప్రమాదముల హెచ్చరికలో రెండు సత్యములు:**

1) దేవదూతల ద్వారా పలుకబడిన వాక్యము స్థిరపరచబడి యున్నది. అది అటుయిటు కొట్టుకొని పోవునది కాదు. స్థిరముగా యుండేది. అది ఖచ్చితం.

గుణమను అక్షయాలంకారము మీ హృదయపు అంతరంగ స్వభావము మీకు అలంకారముగా ఉండవలెను. అది దేవుని దృష్టికి మిక్కిలి విలువ గలది".

**7. దేవునికి విధేయత కల్గియుండాలి :**

లూకా 1:35-38లో దూత చెప్పిన మాటలకు మరియ విధేయత చూపినది. "అందుకు మరియ -ఇదిగో ప్రభువు దాసురాలను నీమాట చొప్పున నాకు కలుగును గాక అనెను."

ఫిలిప్పీ 2:5-8" క్రీస్తు యేసునకు కలిగిన యీ మనస్సు మీరును కలిగి యుండుడి. ఆయన దేవుని స్వరూపము ను కల్గియుండి, దేవునితో సమానముగా ఉండుట విడిచి పెట్టకూడని భాగ్యమని యెంచుకొనలేదు గాని మనుష్యుల పోలికగా పుట్టి దాసుని స్వరూపమును ధరించుకొని తన్నుతాను రిక్తునిగా చేసికొనెను. మరియు ఆకారమందు మనుష్యుడుగా కనబడి మరణము పొందునంతగా అనగా సిలువ మరణము పొందునంతగా విధేయత చూపినవాడై తన్నుతాను తగ్గించుకొనె ను."మనము కూడా దేవునికి విధేయ లుగా ఉండాలి.

**8. ప్రేమ కల్గియుండాలి :**

"నిన్నువలె నీ పొరుగువారిని ప్రేమించుము" మత్తయి 22:39.

1 కొరింధి 13 అధ్యాయము ప్రేమ గూర్చి చెప్పుచున్నది శ్రేష్టమైనది ప్రేమ. ప్రేమ దోషములన్నిటిని కప్పును ప్రేమ శత్రువుని క్షమించును.

**9. సామర్థ్యము కల్గియుండాలి :**

జ్ఞానవంతురాలు తన ఇంటిని కట్టుకొనును మూఢురాలు తన ఇంటిని కూల్చును. సామె 31:10-31 జ్ఞాన వంతురాలికి కల్గిన సామర్థ్యమును తెలియచేయుచున్నది.

ఎ) తన ఇంటివారిని సంరక్షిం చును. సామె 31:15 "పెందలకడలేచి తన ఇంటివారికి భోజనము సిద్ధపరచును పనికత్తెలకు బత్తెము ఏర్పరచును".

బి) పొదుపుచేయును అనవ సరపు ఖర్చుచేయదు. సామె 31:16 తాను కూడ బెట్టిన ధనముతో ద్రాక్షతోట యొకటి నాటించును.

సి) కష్టపడి పనిచేయును. సామె 31:17 చేతులతో బలముగా పని చేయును.

డి) తన ఇంటిని జాగ్రత్తగానడి పించును : సామె 31:27 "తన ఇంటి వారినడతలను బాగుగాకనిపెట్టును".

ఈ) దేవుని యందు భయభక్తులు కల్గియుండును: యెహోవాయందు భయభక్తులు కల్గిన స్త్రీకొనియాడబడును.

పైవిషయములను కల్గి యుంటే క్రైస్తవస్త్రీలు ఆత్మీయముగా చురుకుగా

2) ప్రతి అతిక్రమమును, అవిధేయతయు న్యాయమైన ప్రతి ఫలము పొంది యున్నది. అతిక్రమము అనగా హద్దుదాటి వెళ్లుట, క్రియాజనక పాపము (1యోహాను 3:4), అవిధేయత అనగా ఆజ్ఞాపింపబడినదానికి లోబడకుండుట, అశ్రద్ధ వలన పాపము (యాకోబు 4:17). ఈ రెండు రకాలపాపములకు న్యాయమైన ప్రతి ఫలము దొరికింది. న్యాయపరంగా వారు శిక్షింపబడ్డారు "దేవదూతలు పాపము చేసినప్పుడు దేవుడు వారిని విడిచి పెట్టక పాతాళలోకమందలి కటిక చీకటిగల బిలములలోనికి త్రోసి, తీర్పుకు కావలిలో ఉంచబడుటకు వారిని అప్పగించెను. మరియు ఆయన పూర్వకాల మందున్న లోకమును విడిచి పెట్టక భక్తిహీనుల సమూహము మీదికి జల ప్రళయమును రప్పించినప్పుడు, నీతిని ప్రకటించిన నోవహును మరి యేడుగురిని కాపాడెను. మరియు ఆయన సొదొమ, గొమొఱ్ఱాలను పట్టణములను భస్మము చేసి, ముందుకు భక్తిహీనులగు వారికి వాటిని దృష్టాంతములుగా నుంచెను" (2పేతురు 2:4-6). గనుక మన కనుగ్రహించిన రక్షణను నిర్లక్ష్యము చేస్తు, శిక్షను తప్పించుకొందుమని మనం భావించరాదు.

**ఈరక్షణ గొప్పదైనను, మానవుడు వింటేనేగాని అది అతనికి లభించదు :**

(హెబ్రీ 2:3). ఆశీర్వాదములననుభవించాలంటే వాటిని మనం సొంతము చేసికోవాలి. గ్రంథము మంచిదే కావచ్చును గాని ఏమైనా మేలు పొందాలంటే దాన్ని మనం చదువాలి. సూర్యుని వెలుగు చీకటిని దూరపరుస్తాది, దాన్ని చూడాలంటే మన కళ్లు తెరవాలి. తోటలో కూరగాయలు మంచివే, గాని వాటిని తింటేనే మనకు బలం. రోగానికి మందు బిళ్లలు మంచివే, గాని వాటిని మ్రింగితేనే రోగం నయమవుతాది. క్రైస్తవ్యములో యున్న సత్యములు కూడ అంతే, అవి క్రీస్తు నుండి కలిగాయి, స్థిరపరచబడ్డాయి (హెబ్రీ2:3). వాటిని మనం నిర్లక్ష్యం చేస్తే అవి రక్షించవు. వాక్యము నిచ్చుటలో క్రీస్తు తన వంతు నెరవేర్చారు, దానికి లోబడుచు, మానవుడు తన వంతు నెరవేర్చాలి (హెబ్రీ 5:8-9).

**రక్షణను నిర్లక్ష్యము చేయు వారు తప్పించుకొనలేరు :**

ఘోరనేరస్థులు మాత్రమే శిక్షింపబడుట యేగాక రక్షణను నిర్లక్ష్యము చేసిన వారందరు శిక్షింపబడుదురు. దొంగలు దోపిడీ దారులు, నరహంతకులు, వ్యభిచారులు మాత్రమే గాదు, రక్షణను నిర్లక్ష్యము చేసిన వారందరు శిక్షపాలగుదురు. నిర్లక్ష్యము మాత్రమే మానవుని నాశనం చేయును. రోగియైన వాడు ఔషదమును సేవించుటకు నిర్లక్ష్యము చేస్తే మరణిస్తాడు. పాపవిరుగుడును నిర్లక్ష్యము చేస్తే నిత్య

మరణము తప్పదు.

భౌతికంగా విలువైన ప్రతిదానిని నిర్లక్ష్యము నాశనం చేస్తాది. అది పళ్లను నాశనం చేస్తాది, ఆరోగ్యాన్ని కూల దోస్తాది, స్నేహములను విడగొడ్తాది, మంచి పొలాన్ని బీడు భూమిగా చేస్తాది, వ్యాపారాన్ని కూలగొడ్తాది, అందమైన యిల్లును పాడుచేస్తాది.

**నిర్లక్ష్యము తీర్పుదినాన్న అనేకులను నాశనం చేస్తాది.**

"నిర్లక్ష్యము వహించిన వాడు యిసుక మీదతన యిల్లు కట్టుకొనును (మత్త 7:24-27).).

2) సువార్తకు అవిధేయులైనవారి గతి యేమవును? అని పేతురు ప్రశ్నించుచున్నాడు (1 పేతురు 4:17). 2థెస్స 1:7-9లో దాని జవాబున్నది: "ప్రభువైన యేసు తన ప్రభావమును కనుపరచు దూతలతో కూడ పరలోకము నుండి అగ్ని జ్వాలలలో ప్రత్యక్షమై, దేవుని నెరుగని వారికిని మన ప్రభువైన యేసు సువార్తకు లోబడని వారికిని ప్రతిదండన చేయును".

3) ఒకే తలాంతును పొందినవాడు నిర్లక్ష్యము వలన శపించబడ్డాడు (మత్త 25:41-46). క్రైస్తవుడు తన పిలుపును, ఏర్పాటును నిశ్చయము చేసికొనుటకు జాగ్రత్తపడాలి (2 పేతురు 1:10).

1) అతడు తన స్వంత రక్షణను కొనసాగించుకొనాలి (ఫిలిప్పీ 2:12). మంచి నిర్ణయాలు గైకొంటేనే చాలదు. కృషిచేయాలి.

2) అపొస్తలులు గైకొనిన నిర్ణయాలను గూర్చి మనం పెద్ద చదువము గాని వారి క్రియలను గూర్చి ఎక్కువ చదువుతాము.

3) ఫేలిక్స్‌వలె అనేకులు మరొక తరుణము కొరకు కన్నిపెడ్తారు (అపొ.కా. 24:24-25). అది ఎన్నడు రాదు. ఇదిగో ఇదియే రక్షణ దినము, ఇదియే అనుకూల సమయము. "నేడు మీరాయన మాట వినిన యెడల మీహృదయములను కఠినపరచు కొనకుడి" (హెబ్రీ 4:7).

- లీరోయ్‌బ్రౌన్లో

**మీరు సత్యవాక్యానికి చందా చెల్లించారా? లేదా ఇప్పుడే 50/- రూ॥లు పంపించి మీ పత్రిక కొనసాగించుకోండి. క్రొత్తవారిని చేర్పించండి.**

**- ఎడిటర్**

## సంక్షిప్త వార్తలు

2013 నూతన సంవత్సరము సువార్త సేవాపరిచర్య విషయంలో ప్రోత్సహకరంగానే ఆరంభమయ్యింది. సత్యవాణి -క్రీస్తు సంఘము ద్వారా జనువరి నెలలో పలుచోట్ల సువార్తకూటములు జరిగించబడినవి. నెల మధ్యలో కాకినాడలో బోధకుల సహవాసకూటము కూడ నిర్వహించబడినది. ఈగొప్పపనికి ఫలితముగా 21 మంది క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిరి.

2013 జనువరి 7వ తేదీ నుండి 24వ తేదీ వరకు అమెరికా నుండి వచ్చిన సోదరులు నార్మన్‌లైట్, మార్క్ రేనాల్డ్, బ్రయన్ హెూవర్డ్, డెన్నిస్ డీకే, మరియు లేనీ జోబ్‌గారు ఈ సువార్త పరిచర్యలో పాల్గొనిరి.

2013 జనువరి నెలలో తొత్తరమూడి, పెదగరువు, చొల్లంగి, సత్తెమ్మచెట్టు, కె. వెంకటాపురం, దేవగుప్తం, మొల్లిపాలెం, గోరింట, ద్వారపూడి, గున్నేపల్లి, వీధివారిలంక, పీఠా రామచంద్రపురం, రామేశ్వరం, పిఠాపురం, గుడివాడ మొదలగు గ్రామములలో యున్న సంఘములను సహోదరులు దర్శించి ప్రభువునందు వారిని ప్రోత్సహించిరి.

2013 జనువరి 15 మంగళవారం కాకినాడ సత్యవాణి ఆవరణలో బోధకుల సహవాస కూటము ఘనముగా జరిగెను. ఆంధ్రప్రదేశ్ నుండి వచ్చిన 200 మంది సువార్తికులు దానిలో పాల్గొనిరి. ఉదయ కాలములో లేనీజోబ్‌గారు, మార్క్ రేనాల్డ్ గారు, నార్మన్ లైట్‌గారు వాక్యోపదేశము చేసిరి. మద్యాహ్నకాల కూటములో డెన్నిస్ డీకే గారు, లేనీ జోబ్‌గారు మరియు మార్క్ రేనాల్డ్ గార్లు వాక్యము నందించిరి.

2013 జనువరి 16వతేదీ బుధవారం కడలి సమీపములో యున్న చిన్నాడం గ్రామములో యున్న క్రీస్తుసంఘ నూతన ఆలయము జాషువాగూటం గారి చేతుల మీదుగా ప్రభువు సేవకై ప్రతిష్ఠింపబడెను. చిన్నాడం స్థానిక క్రీస్తు సంఘము స్వయం కృషితో, తమకుగా తాము నిర్మించుకొనిన చక్కటి ఆలయము విషయంలో సోదరులు స్థానిక సంఘమును అభినందించిరి, చిన్నాడంలో సోదరులు వి. చిన్నయ్యగారు ఆయన కుమారుడు వి.రాజ్‌కుమార్ గార్లు నిర్విరామ కృషిచేసి, అనేకవ్యయ ప్రయాసలు, ఇబ్బందులకోర్చి గొప్ప పనిని క్రీస్తుకొరకు సాధించారు.

# మీకొకగొప్పసదవకాశం

**సత్యవాణి** ద్వారా ప్రచురింపబడిన అత్యంత విలువైన పుస్తకములు 15 రకములు ఇప్పుడు లభ్యమగుచున్నవి. వాటి నికర మూల్యము 500/- రూ॥లు అగును. గాని మీరు 85/- రూ॥లు మాత్రమే మాకు M.O. పంపి వాటిని ఉచితముగా పొందవచ్చును. బైబిల్‌విద్యార్థులకు, బోధకులకు, తర్ఫీతుశాలలకు యిది గొప్ప సదవకాశం. ఈ రోజే మాకు వ్రాయండి. M.O.పంపించి పుస్తకములను పొందండి. మీ యింటిలో మినీ లైబ్రరీని స్థాపించండి.


**Satya Vani**

#7-9-35, Sambamurth Street,
Kakinada - 533 004. Ph: 0884 - 2363722



RNI Regd. No. 69973/98
Postal Regd. No. AP-VM/KD/02/2012-2014


To.


From:
SATYA VAKKU
P.O. Box 80, Kakinada - 533 001



Edited & Published by Joshua Gootam. Printed by him at Satya Vani Publication, Sambamurthy St., Kakinada - 533 004